

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 348 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 14, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


Jai Bheem TV STRUGGLE FOR JUSTICE



# ప్రశ్నిస్తే పగా.. ఎదిరిస్తే అణిచివేత!



BURRA SAMPATH
ADVOCATE.

H.NO.1-9-1286/3/13
Vidyuthnagar
Phase-II,
Hanamkonda Dist.
Cell :9492203086

Date : 06-11-202

LEGAL NOTICE
//Through R.P.A.D.//

To

1. Barigela Shiva, S/o.Komuraiah
TV Founder and Chairman
Jai Bheem Telugu News E.Paper,
Flat No.101, 2nd floor, Sadguru Apartment,
Behind Big Bazaar, Sri Mithra Ramana Class
Tharnaka, Secundrabad-500014

2. Devarakonda Nagesh,
The Reporter
Jai Bheem Telugu News E-paper
H.No.2-24/1, SC Colony, Palivelpula,
Ha onda istrict-506145

er in Sunkari Rav
/o.F anna of Police
lice tatio Ramnagar
Hanamkonda city Ravinder,
S/o.Narayana, Age : f Police
KUC police station, innapet
village and mandal of owing
legal notice to you the

1. My clients states ment
officials and working as olice
at KUC police station respe sees

/o H. No. 1-9-1236/12, Sarakar Nagar
Hanamkonda WARANGAL

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కేయూఎస్సై, సీఐ

ఉన్నతాధికారుల అనుమతులు లేకుండా
జర్నలిస్టులను అణిచివేస్తున్నారు

అంబేద్కర్ ఆశయ సాధన సంస్థకు (జై భీమ్)
లీగల్ నోటీసులు పంపారు

అధికారుల ఆత్మగౌరవం, పరువు అక్రమ కేసులు కట్టినప్పుడు లేదా!

పోలీసు ఉన్నతాధికారులను
తప్పుదోవ పట్టించడమే వృత్తిలా భావిస్తారా?

ఎస్సై, సీఐ ప్రభుత్వ ఉద్యోగులా, ప్రైవేట్ వ్యక్తులా?

న్యాయవాది బుర్ర సంపత్ పంపిన నోటీసులపై పోలీసు
ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలి.

జర్నలిస్టుల హక్కులను కాలరాస్తాం అనుకోవడం మీ తరం కాదు.

బెదిరిస్తే భయపడడానికి జై భీమ్ సంస్థ ఆషామాషీది కాదు.

డాక్టర్ బరిగెల శివ

ఉమ్మడి వరంగల్ జిల్లా పోలీస్ వ్యవస్థకు ఒక ప్రతిష్ఠాత్మకమైన పేరు, ప్రఖ్యాతలు కలవని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు. వాటిని పోలీసు వృత్తిపరంగా కొంతమంది అధికారులు వ్యక్తిగతంగా వాడుకుంటుండడం సాధారణ ప్రజలు, ప్రజా సంఘాలు జీర్ణించుకోలేకపోతున్నాయని అన్నారు. ఉద్యోగంలో చేరినప్పుడు సాదాసీదాగా ఉంటూ ప్రజలు చెల్లిస్తున్న పన్నులతో ప్రభుత్వం నుండి వచ్చే సాదాసీదా జీతాలకు ఇన్నేసి ఆస్తులు ఎలా సంపాదిస్తున్నారని, దురాక్రమంగా కోట్ల ఆస్తులు సంపాదించుకుంటున్న కొంతమంది పోలీసు అధికారులను ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నాయని తెలిపారు. సాధారణ ప్రజల హక్కులను కాపాడాల్సిన కొంతమంది పోలీసు అధికారులు వృత్తి ధర్మానికి విరుద్ధంగా, మతం ముసుగు వేసుకున్న కొంతమంది న్యాయవాదులతో చేతులు కలిపి సమాజానికి, ప్రజాస్వామ్యానికి తీరని అన్యాయం చేయడానికి పూనుకుంటున్నారని హెచ్చరించారు. - హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

## హైదరాబాద్‌లో హై అలర్ట్

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ముమ్మర తనిఖీలు
పర్యాటక ప్రాంతాలు, షాపింగ్ మాల్స్‌లోనూ సోదాలు

7



## దేశవ్యాప్తంగా ఉల్లి రైతులకు కన్నీరు

కొనుగోలు ధరలు పెరిగినా గిట్టుబాటు మృగ్యం
మార్కెటింగ్ సౌకర్యం లేక ఆందోళన

7

## సమాజ శ్రేయస్సుకు చక్కని అధికారి

సిద్దిపేట పోలీస్ బాస్ సూపర్

ప్రజాసేవ కోసం పరితపించే అధికారులలో ఉత్తములు

యువతను ఒక్క దెబ్బతో సన్మార్గంలో నడిపిస్తున్నారు

డ్రంక్ అండ్ డ్రైవ్ పై ఉక్కు పాదం మోపుతున్నారు

ప్రజలను కాపాడాలంటే అధికారి ఆత్మగౌరవం గొప్పదై ఉండాలి

సిద్ధిపేట(జై భీమ్ న్యూస్)

ఉన్నత భావాలు కలిగిన పోలీసు ఉన్నత అధికారులు చాలా అరుదుగా కనిపిస్తారని, అలాంటి వారిలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ విజయ్ కుమార్ ఐపీఎస్ ఒకరని, అనతికాలంలోనే సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో తన మార్కును చూపిస్తూ యువత ప్రాణాలను రక్షించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని జై భీం సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ కొనియాడారు. ప్రధానంగా మధ్యరాత్రి వేళ ప్రధాన నగరాలపై ప్రత్యేక కన్ను వేసి స్వయంగా పర్యవేక్షణ చేస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను అర్ధరాత్రి వేళ యువత రోడ్లపై అడ్డాలు వేయకుండా నియంత్రించడంలో విజయం సాధించారని గర్వంగా చెప్పారు. గురువారం సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీ విజయ్ కుమార్ ఐపీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. రాష్ట్రంలో ప్రజా సేవలకు ఆదర్శంగా నిలుస్తున్న జిల్లాగా పేరు ఉన్న సిద్దిపేటకు అదే తరహా సేవ చేయగల సమర్థవంతమైన పోలీసు అధికారి లభించడం సిద్దిపేట ప్రజల అదృష్టంగా భావించాలన్నారు.





అధికారులను సమన్వయపరుస్తూ ప్రజలకు సేవలు అందించడంలో సిద్దిపేట సీపీ ఎనలేని గౌరవ మర్యాదలు సంపాదించుకుంటున్నారని కొనియాడారు. తదనంతరం డీసీపీ అడ్మిన్ కుశల్‌కర్ పోలీసు అధికారిని కలిసి సిద్దిపేట శాంతిభద్రతల విషయంపై చర్చించారు. ఈ సందర్భంగా సీపీ విజయ్ కుమార్, డీసీపీ కుశల్‌కర్ ఇలాగే సిద్దిపేట ప్రజల మన్ననలు పొందుతూ మరెన్నో ఉన్నతమైన సేవలు అందించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# విద్యార్థులు మానసిక స్థైర్యం, ఆరోగ్యంపై దృష్టి పెట్టాలి





**జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. సాంబశివరావు స్ఫూర్తి కార్యక్రమంలో విద్యార్థులకు సూచనలు**

**నర్సంపేట, నవంబర్ 13 (జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు నేడు జిల్లా పరిషత్ హైస్కూల్, నర్సంపేటలో నిర్వహించిన స్ఫూర్తి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, విద్యార్థినీ విద్యార్థులు దేశ భవిష్యత్ పౌరులు కాబట్టి వారికి శారీరక, మానసిక స్థితి, శాస్త్రీయ దృక్పథం, ఆర్థిక అవగాహన, పౌష్టికాహారం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఆరోగ్యకరమైన జీవనశైలి అలవర్చుకుంటేనే మంచి పౌరులుగా ఎదగగలరని అన్నారు. విద్యార్థులు స్వీయ అవగాహన, నైపుణ్యాలు పెంపొందించుకోవడంతో పాటు తోటి విద్యార్థుల పట్ల సానుభూతితో ప్రవర్తించాలన్నారు. సమస్యలను పరిష్కరించడంలో సృజనాత్మకత, తర్కబద్ధత అవసరమని తెలిపారు. డాక్టర్ భరత్ కుమార్ (సైకియాట్రిస్ట్) మాట్లాడుతూ విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనవకుండా, చిన్న సమస్యలను పెద్దదిగా తీసుకోకుండా శాంతంగా పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రతి సమస్యకు పరిష్కారం ఉందని, భావోద్వేగం లేదా నిరాశతో సూసైడ్ అటెంప్ట్ వంటి నిర్ణయాలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించేందుకు సమయ పాలన, పౌష్టికాహారం, తగిన నిద్ర అనుసరించాలని సూచించారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితుల సలహాలు తీసుకుంటూ సానుకూల దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ తరఫున 'టెలిమానస్' ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులకు మానసిక కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఎవరైనా సమస్యలు ఎదుర్కొంటున్నట్లయితే 14416 హెల్ప్‌లైన్ నంబర్ ద్వారా సలహా పొందవచ్చని పేర్కొన్నారు. తరు?ర్వాత డాక్టర్ బి. సాంబశివరావు మేడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు, మెడికల్ స్టోర్, ఐఎల్ఆర్, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. సేవల నాణ్యతను మెరుగుపరచాలని సూచిస్తూ విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సీసీఏ నియమాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారి డాక్టర్ జ్యోతి, సిసి నాగరాజ్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉద్యోగ సంఘాల సేవాభావం అభినందనీయం

**ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**హనుమకొండ, నవంబర్ 13 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టర్ శ్రీమతి స్నేహ శబరిష్ ఐఏఎస్ సూచనల మేరకు వరద ప్రభావిత ప్రాంతాల బాధితుల సహాయార్థం జిల్లాలోని ఉద్యోగ సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మానవత్వాన్ని చాటాయి. టీఎన్జీవో, టీజీవో, ట్రెస్సా, పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం, మిషన్ భగీరథ, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం, డ్రైవర్స్ అసోసియేషన్ తదితర సంఘాల సహకారంతో 500 నిత్యావసర సరుకుల కిట్లు మరియు బెడ్ షీట్లు కొనుగోలు చేశారు. అవి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చేతుల మీదుగా వరద ప్రభావిత కుటుంబాలకు పంపిణీ చేయడానికి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జేఏసీ నేతలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలోని ఉద్యోగులు సామాజిక బాధ్యతతో ముందుకు వచ్చి వరద బాధితులకు సహాయం అందించడం ఎంతో అభినందనీయమని, ఈ కార్యక్రమం ద్వారా ఉద్యోగ సంఘాలు ప్రజల పట్ల తమ నిబద్ధతను చాటాయని తెలిపారు. ఉద్యోగ సంఘాల నేతలను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. టీఎన్జీవో అధ్యక్షులు ఆకుల రాజేందర్, టీజీవో అధ్యక్షులు ఆకవరపు శ్రీనివాస కుమార్ మాట్లాడుతూ "ఉద్యోగులుగా సామాజిక బాధ్యతతో ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటాం" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యుడు ఈ.వి. శ్రీనివాస్ రావు, గౌరవాధ్యక్షులు శ్యాంసుందర్, టీఎన్జీవోస్ కేంద్ర సంఘ ఉపాధ్యక్షులు రాము నాయక్, జిల్లా నేతలు రాజీవ్ రాజ్, పృథ్వి, మహబూబ్, మల్లేశం, సుధాకర్, నిఖిల్, వెంకటస్వామి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర సేవలను పరిశీలించిన జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఏ. అప్పయ్య



**హనుమకొండ, నవంబర్ 13 (జై భీమ్ న్యూస్)**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య గురువారం మధ్యాహ్నం మడికొండలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం-3ను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ కేంద్రంలో అందుబాటులో ఉన్న టిడీ, ఏఆర్వీ వ్యాక్సిన్ల నిల్వలు, టిబి వల్నరబుల్ గ్రూప్ స్క్రీనింగ్ (786 మంది) నిర్వహణ విధానాన్ని సమీక్షించారు. అదేవిధంగా ఎన్‌సీడీ కార్యక్రమంలో సీ బ్యాంక్ అసెస్‌మెంట్, ఏఎన్సీ రిజిస్ట్రేషన్, ఓపీ రికార్డులు, ప్రజలకు అందించే వైద్య సేవలను కూడా పరిశీలించారు. డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ సాధారణ ప్రసవాలను ప్రోత్సహించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు విశ్వాసం కలిగించే విధంగా సేవలు అందించాలని సూచించారు. ప్రసూతి స్త్రీలకు సకాలంలో కౌన్సెలింగ్ నిర్వహించి ఆరోగ్య అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల ద్వారా ప్రజలకు అందించే సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా పల్లెదవాఖాన వైద్యాధికారి డాక్టర్ ఇర్ఫాన్, సిస్టర్లు లక్ష్మి, విజయకుమారి, ఆశా కార్యకర్తలు స్వరూప, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్


**ఎల్కతుర్తి, నవంబర్ 13 (జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ గురువారం ఎల్కతుర్తి తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సుల్లో అందిన దరఖాస్తులు, సాదాబైనామా దరఖాస్తుల స్థితి గురించి తహసీల్దార్ ప్రసాద్ రావును అడిగి వివరాలు తెలుసుకున్నారు. దరఖాస్తులపై వచ్చిన రిపోర్టులను పరిశీలించిన అనంతరం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలోని రికార్డుల నిర్వహణ, ప్రజా సేవల అమలు విధానాన్ని కూడా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంలో నాయబ్ తహసీల్దార్ రమేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# అధికారి మారినా పేరు మారదా?

**అధికారి మారినా బోర్డుపై పాత పేరుకే ఇంత ప్రేమ ఎందుకు?**







**హసన్‌పర్తి, నవంబర్ 13 (జై భీమ్ న్యూస్)**

హసన్‌పర్తి మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో బాధ్యతల మార్పు జరిగినా సమాచార హక్కు చట్టం (ఆర్‌టీఐ) బోర్డులో ఇప్పటికీ పాత అధికారి పేరే ప్రదర్శించబడుతుండటం చర్చనీయాంశంగా మారింది. కొత్త అధికారి హోదాలో పదవీ బాధ్యతలు స్వీకరించి చాలా రోజులైనా బోర్డు అప్‌డేట్ చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి దారితీస్తుందని ప్రజలు విమర్శిస్తున్నారు. మండలంలోని ప్రజలు, విద్యాసంస్థల ఉపాధ్యాయులు, సిబ్బంది "అధికారి మారినా బోర్డుపై పాత పేరికే ఇంత ప్రేమ ఎందుకు?" అంటూ వ్యంగ్యంగా ప్రశ్నిస్తున్నారు. కార్యాలయ గోడలపై స్పష్టంగా ప్రదర్శించాల్సిన ఆర్‌టీఐ బోర్డులు ప్రజలకు సమాచారం అందించే ప్రధాన వేదికగా ఉండాలి. అయితే పాత అధికారి పేరు కొనసాగడం వల్ల ప్రస్తుత అధికారి పేరు, బాధ్యతలు, సంబంధిత వివరాలు తెలియక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సమాచార హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రభుత్వ కార్యాలయం తాజా అధికారుల వివరాలను బహిరంగంగా ప్రదర్శించాలి. హసన్‌పర్తి మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో ఈ నిబంధన పాటించకపోవడం చట్టపరమైన ఉల్లంఘనగా భావిస్తున్నారు. స్థానిక విద్యా సంస్థల ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు "ప్రజలకు పారదర్శకత చూపించాల్సిన అధికారులు తాము నిర్వహించే బోర్డులనే సక్రమంగా అప్‌డేట్ చేయకపోవడం విచారకరం" అని వ్యాఖ్యానించారు. కొత్త అధికారి బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఈ మార్పులు జరగాల్సిన ప్రోటోకాల్ ఉన్నప్పటికీ సిబ్బంది అలసత్వం లేదా నిర్లక్ష్యం కారణంగా ఈ చిన్న కానీ ముఖ్యమైన అంశం నిర్లక్ష్యానికి గురైందని ప్రజలు భావిస్తున్నారు. ప్రజా ప్రతినిధులు, విద్యాశాఖ ఉన్నతాధికారులు దీనిపై దృష్టి సారించి వెంటనే ఆర్‌టీఐ బోర్డులో సరికొత్త అధికారి పేరు, ఫోన్ నంబర్, చిరునామా వంటి వివరాలను అప్‌డేట్ చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కే.యూ. IQAC నూతన సంచాలకులుగా ఆచార్య ఎస్. నరసింహ చారి నియామకం



**జై భీమ్ న్యూస్ (కే.యూ. క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ "ఇంటర్నల్ క్వాలిటీ అష్యూరెన్స్ సెల్ (%ఞాజా%)" నూతన సంచాలకులుగా కామర్స్ విభాగ ఆచార్యులు, ప్రస్తుత పీ.జీ. కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్. నరసింహ చారిని వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం రెండు సంవత్సరాల కాలానికి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆచార్య నరసింహ చారి ప్రస్తుత సంచాలకులు ఆచార్య జి. షమిత నుంచి బాధ్యతలు స్వీకరిస్తారు. ఆచార్య చారి గతంలో పరీక్షల నియంత్రణాధికారి, అడ్మిషన్స్ సెల్ జాయింట్ డైరెక్టర్, డైరెక్టర్, టీజీఐసెట్ కన్వీనర్, %ఞాజా% సంచాలకులు, కామర్స్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ వంటి వివిధ హోదాల్లో పనిచేశారు. పలువురు బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య నరసింహ చారి నియామకాన్ని అభినందించారు.

# బ్లాస్ట్‌కు ముందు మసీదుకు వెళ్లిన ఉమర్

**సిసి టివి కెమెరాల్లో దృశ్యాలు నమోదు**

**న్యూఢిల్లీ,నవంబర్13(జై భీమ్ న్యూస్):**

ఢిల్లీలోని ఎర్రకోట వద్ద భారీ పేలుడుకు సంబంధించి మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బ్లాస్ట్‌కు ముందు డాక్టర్ ఉమర్ నబీ ఓల్డ్ ఢిల్లీలోని ఓ మసీదును సందర్శించారు. తుర్క్‌మాన్‌గేట్ ఎదురుగా ఉన్న రాంలీలా మైదాన్ సమీపంలోని మసీదునుంచి ఉమర్ బయటకు వస్తున్న దృష్యాలు అక్కడే ఉన్న నిఘా కెమెరాలో నిక్షిప్తమై ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం 2:30 గంటల సమయంలో అతడు మసీదును సందర్శించినట్లు తెలుస్తోంది. దాదాపు 10 నిమిషాలపాటూ అక్కడే ఉన్నాడు. ఆ తర్వాత ఎర్రకోటవైపు వెళ్లినట్లుగా సమాచారం. బాంబు పేలుడు సంభవించిన ఐ20 కారులో ఉన్నది డాక్టర్ ఉమర్ నబీ అని తేలింది. కారులో లభించిన నమూనాలతో అతని డీఎన్ఏ సరిపోలడంతో కారు నడిపింది నబీయేనని అధికారులు నిర్ధారణకు వచ్చారు. పేలుడుకు ముందు ఉమర్ కారు నడుపుతున్న సీసీటీవీ దృశ్యాలను అధికారులు గుర్తించారు. దీంతో ఘటన సమయంలో కారులో ఉన్న అతను కూడా ప్రాణాలు కోల్పోయాడని అధికారులు అనుమానించారు. ఈ నేపథ్యంలో పుల్వామాలో ఉన్న అతని తల్లి నుంచి డీఎన్ఏ నమూనాలు తీసుకొని పరీక్షించారు. కారు స్టీరింగ్, యాక్సిలరేటర్ మధ్య ఇరుక్కున్న కాలు నుంచి సేకరించి డీఎన్ఏను ఆమె డీఎన్ఏతో సరిపోల్చారు. దీంతో కారులో లభించిన డీఎన్ఏ ఉమర్ నబీదేనని తేలినట్లు ఢిల్లీ పోలీసులు వెల్లడించారు.

